మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

గురువారం
27 ఆగస్టు 2026
పేజీలు : 4

@mvaartanews
www.mivaartanews.com


# సర్...తప్పులు సరిదిద్దుతారు...
# పాలేరు లో 40,665 మందికి నోటీసులు.

- 31 లోపు విచారణ కు హాజరు కావాల్సిందే.
- ప్రత్యేకాధికారుల నియామకం...

**నేలకొండపల్లి ఆగస్టు 26 మీ వార్త ఆర్ సి**

పాత ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లాయా.చిన్న చిన్న వ్యత్యాసాలు న్నాయా.ఆందోళన చెందకండి.వాటిని సవరించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.తప్పులను సవరించేందుకు వారికి నోటీసులు జారీ చేస్తున్నారు.పాలేరు నియోజకవర్గంలో దాదాపు 40,665 మందికి నోటీసులు జారీ చేశారు.ఆగస్టు 31 లోపు నోటీసులు అందుకున్న వారు ప్రత్యేకాధికారుల వద్ద విచారణ కు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో వ్యత్యాసాలు (అనోమలిస్) ఉన్న ఓటర్లలో ఇంటి 'పేర్లు, అక్షర దోషాలు,చిన్న పాటి తప్పులు ఉంటే నోటీసులు ఇచ్చి బీఎల్వో అండర్టేకింగ్ తో ఆన్లైన్ లో సరిదిద్దే అవకాశం కల్పించారు.

పెద్ద తప్పులు ఉంటే నోటీసులు జారీ చేసి విచారణ కు పిలుస్తారు.నోటీసులు అందించాలి.ఫోటో యాఫ్ లో డౌన్లోడ్ చేయాలి. సర్ లో భాగంగా ఈ నెల 17 న ముసాయిదా జాబితా విడుదలైన విషయం విదితమే.ఎన్నికల సంఘం అదేశాలతో వారి సాఫ్ట్వేర్ లోనే ఓటర్ల కు నోటీసులు జారీ అవుతున్నాయి. విచారణ తేదిని మాత్రం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిర్దేశిస్తూ ఈ నెల 31 న ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన విచారణ కు హాజరు కావాలని నోటీస్ లో పేర్కొన్నారు.ఆ తేది ప్రకారం ఓటరు మండల తహశీల్దార్ (అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి) ఎదుట విచారణ కు హాజరు కావాల్సి ఉంటుంది.ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం 12 ధృవీకరణ పత్రాలలో కనీసం రెండు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.ఒరిజిన ల్స్ తమ వెంట తీసుకెళ్లాలి.




సమర్పించిన పత్రాలు పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటే వారికి అర్హత కల్పిస్తారు. ఓటరు,జాబితా లో చేరుస్తారు.తహశీల్దార్ స్థాయిలోనే నోటీసులు జనరేట్ చేసి పోలింగ్ బూత్ల వారీగా బీఎల్వోల ద్వారా ఓటరు కు నోటీసు ఇచ్చి రశీద్ తీసుకోవాలి.రసీదు ఇచ్చినప్పుడు ఫోటో దిగ తన మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. పోలింగ్ బూత్ల వారీగా నోటీసులు జనరేట్ చేసి బీఎల్ సర్వే లకు అప్పగించారు.

**ప్రత్యేకాధికారుల నియామకం..**

పాలేరు నియోజకవర్గం లో కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల లోని మండల స్థాయి అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు గా ప్రత్యేకా అధికారులు గా నియమించారు. ఎంపీడీవో,తహశీల్దార్, మండల పంచాయతీ అధికారి,మండల విద్యాశాఖాధికారు లను స్పెషల్ ఆఫీసర్లు గా నియమించారు. వీరు ఓటర్ల కు హియరింగ్ కు పిలిచిన తేదీన ఓటరు హాజరు కావాల్సి ఉంది. అధికారులు ఓటరు దగ్గర ఉన్న ఆధారాలను పరిశీలించి నిర్ధారణ చేస్తేనే ఓటర్ల జాబితాలో వారి పేర్లు చేరుస్తారు.వారు నిరాకరిస్తే జాబితాలో పేర్లు కష్టమే.పాలేరు నియోజకవర్గం లో 40,665 మందికి నోటీసులు జారీ చేస్తున్నారు.వాటిలో ఇప్పటికే 34,815 మంది కి నోటీసులు అందించారు.ఇంకా 5850 పెండింగ్ లో ఉన్నాయి.మొత్తం మీద పాలేరు లో సర్ నోటీసుల జాతర సందడి -నెలకొంది.

**హియరింగ్ కు ఆధారాలతో హజరు కావాలి.పి.రాంప్రసాద్,తహశీల్దార్, నేలకొండపల్లి,**

గ్రామాలలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నోటీసులో జారీ చేసిన తేదీ,సమయం కు ఓటరు ఆధారాలతో హాజరు కావాలి. అందుకు సంబంధించిన ఆధారాలు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకరావాలి. నోటీసులు అందరికి జారీ చేశాం.బీఎల్ సర్వే లు స్వయంగా ఇంటికి వెళ్లి నోటీసులు అందించి ఫోటోలు దిగారు.హియరింగ్ కు తప్పుకుండా,హజరు కావాల్సిందే.

# కార్పొరేట్లకు రాయితీలు
# సామాన్యుడిపై ధరల' గుదిబండ

- ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిప్పులు
- సత్తుపల్లి కమిటీ సమావేశంలో జిల్లా నాయకుడు మోరంపూడి పాండురంగారావు

**సత్తుపల్లి ఆగస్టు 26 మీ వార్త టౌన్ రిపోర్టర్**

సత్తుపల్లికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయల పన్ను రాయితీలు, ఉచిత భూములు, సబ్సిడీలు కల్పిస్తూ.. సామాన్య ప్రజలపై మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల రూపంలో మోయలేని భారాలను మోపడం దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండురంగారావు విమర్శించారు. సీపీఐ(ఎం) సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి పోలిక పోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాండురంగారావు మాట్లాడుతూ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రంగా విమర్శలు చేశారు.



దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరించే ప్రమాదకర విధానాలను ప్రభుత్వాలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఒకవైపు నిరుద్యోగం, ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతుంటే.. మరోవైపు కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల రుణమాఫీలు చేయడం ప్రజావ్యతిరేక చర్య అని మండిపడ్డారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఒకప్పుడు సులభంగా చదువుకునే పరిస్థితి ఉండేదని, నేడు విద్యను కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను వెంటనే నియంత్రించి, కార్పొరేట్ విద్యా దోపిడీ నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కాపాడాలని డిమాండ్ చేశారు.

ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి కేవలం కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే ప్రభుత్వాలు పనిచేస్తే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పాండురంగారావు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, నాయకులు రావుల రాజబాబు, చావా రమేష్, మోరంపూడి వెంకట్రావు, చెరుకు రత్నకుమారి గుదే రాము, చప్పిడి భాస్కర్ చెరుకు శ్రీనివాస్, పుష్పవల్లి, వెంకటేశ్వరరావు,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై టీజీఎంసి దాడులను ఆపాలి

- ఆర్ఎంపీలను బదనాం చేయాలనుకోవడం బాధాకరం
- ఆర్ఎంపీలు పరిదికి మించి వైద్యం చేయొద్దు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు**

**కారేపల్లి ఆగస్టు26:** మీ వార్త ప్రతినిధి గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం ప్రజలకు వైద్య సేవ అందిస్తూ ప్రజలకు సహకరిస్తున్న ఆర్ఎంపి వైద్యులపై టీజీఎంసి చేస్తున్న దాడులను నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టీజీఎంసీ) అనుచిత దాడులతో గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో వైస్ రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చి అర్హత సాధించిన ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడికి ధృవీకరణ సర్టిఫికెట్లు అందించాలని దాదాపు 20 వేల మందికి



వెయ్యి గంటల శిక్షణ ఇచ్చిందని,మిగతా వారికి మధ్యలోనే శిక్షణ ఆగిపోయిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 65వేల మంది ధరఖాస్తులు చేసుకున్నారని వారిలో 55 వేల మందిని అర్హులుగా తేల్చారన్నారు.వైఎస్ రాజశేఖర్రెడ్డి మరణంతో దానికి నిధులు కేటాయింపు లేక ఆప్రక్రియ నిలిచిపోయిందన్నారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పక్రియను కొనసాగిస్తుందని ఆశించామన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపుకు ఆర్ఎంపీలు గ్రామీణ ప్రాంతాలలో కీలక పాత్ర పోషించారని గుర్తుకు చేశారు.గడిచిన మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యుల పట్ల ఎటువంటి చిత్తశుద్ధి చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు టీజీఎంసీ గ్రామీణ వైద్యులపై దాడి చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవటం విచారకరమన్నారు. గ్రామీణ వైద్యులను గ్రామీణులే రక్షించుకుంటారన్నారని ధీమా వ్యక్తం చేశారు.గ్రామీణ వైద్యులు బతుకుదెరువు కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితిని టీజీఎంసీ తీసుకువస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి గ్రామీణ వైద్యుల సేవలకు చట్టబద్ధత తీసుకురావాలని కోరారు.

ఆర్ఎంపీలు పరిధికి మించి వైద్యం చేయద్దు ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని పరిధికి మించి వైద్యం చేసి ఇబ్బందులలో పడద్దని సూచించారు.ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపువెంకటాచారి,ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి శ్రీనివాసరావు,దుస్సా మనోహర్,సింగరేణి మండల అధ్యక్ష,కార్యదర్శులు మండెపూడి వీరయ్య చౌదరి,కార్యదర్శి ఆకారపు రఘు,ఐ.వెంకటేశ్వర్లు, సున్నం రామారావు,బ్రహ్మం, సైదులు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాల బంధం..
## నూతన జీవితానికి శుభాకాంక్షలు.

- వేణు--సంధ్యల వివాహ వేడుకకు హాజరైన కందాళ ఉపేందర్రెడ్డి.



**నేలకొండపల్లి: ఆగస్టు 26 మీ వార్త ఆర్ సి**

మండలంలోని బోదులబండ గ్రామానికి చెందిన సురభి వెంకటేశ్వర్లు--వరలక్ష్మి దంపతుల కుమారుడు వేణు,సంధ్యల వివాహ వేడుక శాంతినగర్లోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.
రెండు మనసుల కలయికతో మొదలయ్యే వివాహ బంధం.. జీవితాంతం ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలవాలి. నూతన వధూవరుల జీవితం ఆనందం, ఆప్యాయత, అన్యోన్యతలతో నిండాలి.అని కందాళ ఉపేందర్రెడ్డి ఆకాంక్షించారు. ఇద్దరి అడుగులు ఒకటై.. ప్రతి అడుగులో ఆనందం తోడై..వారి దాంపత్య జీవితం నూరేళ్లు సుఖసంతోషాలతో సాగాలి" అంటూ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి.



**నేలకొండపల్లి ఆగస్టు 26 మీ వార్త ఆర్ సి**

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలను వెంటనే విడుదల చేసి, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నేలకొండపల్లి ఎస్సీ కళాశాల బాలుర హాస్టల్ను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. హాస్టళ్లలో బెడ్లు, పరుపులు,కిటికీలకు జాలీలు,మరుగుదొడ్ల కొరత ఉందని, శిథిలావస్థలో ఉన్న భవనాలను మరమ్మతులు చేయాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 27వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉస్మాన్, మనోహర్,గోపీచంద్, నిశాంత్,చరణ్, సాయి,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ ప్రధానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్



**కామేపల్లి, ఆగస్టు 26 మీ వార్త ప్రతినిధి:**

వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోల్ల గంగారావు - శైలజయాదవ్ ల కూతురు మౌనిక- హరికృష్ణ( వేంసూరు మండలం అడవి రామన్నపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు మహాలక్ష్మి ల కుమారుడు) ల వివాహం గురువారం జరగనున్న సందర్భంగా బుధవారం జరిగిన వివాహ ప్రధానం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని కలకాలం చల్లగా, అన్యోన్య దాంపత్యంతో సుఖ జీవనంతో, సంతోషంగా ఉండాలనినూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న యాదవులు అడిగిన వాటికి సమాధానంగా యాదవులు రాజకీయంగా చైతన్యం కావాలంటే ముఖ్యంగా యాదవులు ఐక్యత భావం కలిగి ఉండాలని, యాదవుల అభివృద్ధి కోసం జరిగే కార్యక్రమాలకు రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొంటే మన హక్కులు మనం సాధించుకోవడానికి అదొక అవకాశం గా మలుచుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, అఖిలభారత యాదవ జిల్లా మహాసభ యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, దుబాకుల శ్రీనివాసులు యాదవ్, మూడు ముంతల గంగరాజు, గజ్జి సూరిబాబు, వెంకటనారాయణ, నరేష్, రామారావు,బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించడానికి ఎన్నికల సంఘానికి ధైర్యం, ఓటర్ల నుంచి బలమైన సహకారం రెండూ అవసరమని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ సహకారం వల్లే కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇతర దేశాల నుంచి గుర్తింపు పొందగలిగిందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్కు ఓటర్ల నుంచి సహకారం పుష్కలంగా లభించిందన్నారు. లఖ్నవూలో ఎన్నికల సంఘం నిర్వహించిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్, ECINET' జరిగిన రెండో ప్రాంతీయ సదస్సులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఎస్ఐఆర్ నిర్వహణకు ఎన్నికల సంఘానికి ధైర్యం మాత్రమే కాదు.

## కోమట్లగూడెంలో ఉచిత వైద్య శిబిరం.

- గ్రేస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు.




ఖమ్మం, చింతకాని ఆగస్టు 26,మీ వార్త ప్రతినిధి.

చింతకాని మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు ఆధ్వర్యంలో గ్రేస్ ఆస్పత్రి సహకారంతో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలను గుర్తించిన సర్పంచ్, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా అవసరమైన వారికి వైద్య పరీక్షలు, సలహాలు అందించి మెరుగైన వైద్యం పొందేలా సహకరించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రేస్ ఆస్పత్రి యజమాని మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రేస్ ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సిలబస్ ని దృష్టిలో పెట్టుకుని చదవాలి






సత్తుపల్లి ఆగస్టు 26మీ వార్త అర్ సి

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నవారు సిలబస్ ను దృష్టిలో పెట్టుకుని చదవాలని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమోద్ సాయి అన్నారుబుధవారం సత్తుపల్లి వాణీ విద్యాలయంలో వివిధ పోటీ పరీక్షలకు తయారవుతున్న అభ్యర్థులకు ప్రేరణ కలిగించేందుకై అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రమోద్ సాయి మాట్లాడుతూ సిలబస్ ను దృష్టిలో ఉంచుకుంటూ తక్కువ పుస్తకాలను ఎక్కువ సార్లు అధ్యయనం చేయాలని సూచించారు. కష్టపడి ప్రణాళికా బద్ధంగా చదివితే ఎటువంటి లక్ష్యాన్నయినాసాధించవచ్చునితెలియచేసారు.కార్యక్రమంలో వాణీ విద్యాలయం ప్రిన్సిపాల్ భగవాన్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు వంశీ,నిర్వాహకులు కొర్సా చిన్నారావు,బాలు,గుండె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి.




సత్తుపల్లిఆగస్టు 26మీ వార్త అర్ సి

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియమితులయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం అసెంబ్లీలో ఆమె కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించారు. కమిటీ చైర్‌పర్సన్‌గా నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి నియమితులయ్యారు.ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి కీలక బాధ్యతలు అప్పగించడంపై సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించడానికి ఎన్నికల సంఘానికి ధైర్యం, ఓటర్ల నుంచి బలమైన సహకారం రెండూ అవసరమని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ సహకారం వల్లే కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇతర దేశాల నుంచి గుర్తింపు పొందగలిగిందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌కు ఓటర్ల నుంచి సహకారం పుష్కలంగా లభించిందన్నారు. లఖ్‌నవూలో ఎన్నికల సంఘం నిర్వహించిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్, ECINET' జరిగిన రెండో ప్రాంతీయ సదస్సులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఎస్ఐఆర్ నిర్వహణకు ఎన్నికల సంఘానికి ధైర్యం మాత్రమే కాదు. ఓటర్ల సహకారం కూడా అవసరం. ఎస్ఐఆర్ నిర్వహణకు ఈసీకి ఓటర్ల నుంచి ఆ సహకారం పుష్కలంగా లభించింది. అందుకే ప్రస్తుతం ఇతర దేశాలు భారత ఎన్నికల సంఘం వైపు చూస్తున్నాయి. ఈసీఐ నుంచి ఎంతో నేర్చుకుంటున్నాయి, ప్రశంసిస్తున్నాయి. అలాగే తమ దేశాల్లో కూడా ఇలాంటి ఎన్నికల విధానాలను అమలు చేయాలని భావిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియలపై అవగాహనను పెంపొందించడానికి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ చాలా అవసరం." భారతదేశంలో ఎన్నికలు రాజ్యాంగం, చట్టం, కేంద్ర ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సూచనల ప్రకారం జరుగుతాయని జ్ఞానేశ్ కుమార్ వివరించారు. అలాగే అన్ని దశల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధుల పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల.

- రఘునాథపాలెం మండలం జింకలతాండలో 13 ఎకరాల్లో గురుకుల పాఠశాల
- స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి.

ఖమ్మం, ఆగస్టు- 26,మీ వార్త ప్రతినిధి.




గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు.విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు.తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని, స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.





ఖమ్మం, ఆగస్టు- 26,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మం జిల్లా ప్రజలకు మరింత సులభతరమైన, సమర్థవంతమైన ఆధార్ సేవలను అందించేందుకు స్థానిక మమత హాస్పిటల్ రోడ్,కవిరాజ్ నగర్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమోగ్రాఫిక్ అప్‌డేట్లు, బయోమెట్రిక్ అప్‌డేట్లు తదితర సేవలను మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారు.కొత్త ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆధార్ సేవలను పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం జిల్లాలో ఆధార్ సేవల బలోపేతానికి, పౌర కేంద్రిత డిజిటల్ సేవల విస్తరణకు మరో ముఖ్యమైన ముందడుగని మంత్రి అన్నారు. ప్రజలకు అవసరమైన గుర్తింపు సేవలను మరింత అందుబాటులోకి, సమర్థవంతంగా, సౌకర్యవంతంగా అందిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, యు ఐ డి ఏ ఐ హైదరాబాద్ డైరెక్టర్ కె.ఎం. భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, బీఎల్ఎస్ ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధులు రీజినల్ మేనేజర్ కె. శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి. సురేష్ కుమార్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నాచారం ఆలయానికి డబుల్ రోడ్డు.రూ . 42 కోట్లతో ఏన్కూరు అభివృద్ధి

ఖమ్మం ఆగస్టు 26 మీ వార్త బ్యూరో

ఏన్కూరు మండలం నాచారం గ్రామంలోని శ్రీశ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఏన్కూరు నుంచి నాచారం శ్రీశ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఈ పనులు కొనసాగుతున్నాయని, దీంతో ఆలయానికి వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని చెప్పారు.ఏన్కూరు మండల



అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.42 కోట్ల నిధులను మంజూరు చేయించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, వాటిలో రహదారి అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి వచ్చే మార్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కామేపల్లి, ఆగస్టు 26 మీ వార్త ప్రతినిధి :

మానవాళికి ప్రేమ, కరుణ, శాంతి, సమానత్వం, సోదరభావం వంటి మానవతా విలువలను బో ధించిన మహనీయుడు మహమ్మద్ ప్రవక్త జన్మ దినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం కామేపల్లిలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు.జాగారం కూడా చేశారు.ప్రేమను పంచుదాం... శాంతిని పెంచుదాం... కరుణను చూపుదాం... మానవత్వాన్ని నిలబెడదాం అని ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.మిలాద్ ఉన్ నబీ ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఒకరికి మరొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతున్నారు.అదే విధంగా మండల పరిధిలోని ఊట్కూరు, ముచ్చర్ల, గోవింద్రాల, కెప్టెన్ బంజర, మద్దులపల్లి, పండితాపురం తదితర గ్రామాల్లో కూడా మిలాద్ ఉన్ నబీ వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకోవడం జరిగింది.



# భూముల నిషేధిత జాబితా పేరుతో ప్రభుత్వం దోపిడి పై ప్రజలకు సమాధానం చెప్పాలి.

**ఖమ్మం, ఆగస్టు 26, మీ వార్త ప్రతినిధి.**

తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో టిడిపి నేత కొండబాల కర్ణాకర్ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా విషయమై సీఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎన్ని భూములు నిషేధిత జాబితాలో పెట్టారు, మేము ఎన్ని భూములు పెట్టాము అని మాట్లాడటాన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు, 22ఎ నిబంధన ఏమిటి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో భూముల జాబితా లేదా వ్యవస్త పుట్టిన దగ్గర నుండి భూముల జాబితా ఉంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికి వారు పోటీలు పడి కొత్తగా భూములను నిషేధిత జాబితాలో పెట్టడమేమిటిని ప్రశ్నించారు, కావాలని భూములను నిషేధిత జాబితాలో పెట్టి ఆ తర్వాత భూయజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేయడానికేనని కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలక ప్రతిపక్షాలు దన దాహంతో ఆడుతున్న ఈ నాటకాన్ని ఇప్పటికైనా కట్టిపెట్టాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు,ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారని సామాన్య ప్రజల నుంచి ప్రభుత్వం దోపిడి పై బిజెపి పట్టించుకోవడం లేదు అంటే బిజెపి తో సహా మూడు పార్టీలు ప్రజల కోసం కాకుండా అధికారం కోసం మాత్రమే పనిచేస్తున్నాయని ఈ విషయాన్ని ప్రజాక్షేత్రంలో తెలుగుదేశంపార్టీ తరపున ఎండగడతామని అన్నారు,



ఈ సమావేశంలో లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మాజీ సొసైటీ చైర్మన్ గడిపూడి వెంకటేశ్వరావు, కర్నాటి అశ్వినీ కుమార్, నల్లమోతు సత్యనారాయణ,కామినేని శ్రీనివాసరావు,పరిటాల నాగార్జున,మల్లెంపాటి లహరిన్ తదితరులు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం.





**- రూ.212.25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**

**- కార్పోరేషన్ 1, 59వ డివిజన్ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి.**

**ఖమ్మం, ఆగస్టు- 26,మీ వార్త ప్రతినిధి.**

పేదల సంక్షేమంతో పాటు కార్పోరేషన్ లో కలిసిన విలీన గ్రామాల సమగ్ర అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని ఒకట డివిజన్ కైకొండాయిగూడెం, 59వ డివిజన్ దానావాయి గూడెంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయిగూడెంలో సుడా నిధులు రూ.100 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అనంతరం 59వ డివిజన్‌లో సుడా నిధులు రూ.112.25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయిందని, ఈ కాలంలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన రెండున్నర సంవత్సరాల్లో కూడా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి, పేదింటి గుమ్మానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

కైకొండాయిగూడెం 1వ డివిజన్‌లో ఈరోజు శంకుస్థాపన చేసిన రూ.కోటి పనులతో కలిపి ఇప్పటివరకు సుమారు రూ.12.83 కోట్ల విలువైన అభివృద్ధి పనులను మంజూరు చేసి, అనేక పనులను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత తక్కువ కాలంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.1వ డివిజన్ పరిధి విస్తృతంగా ఉండటంతో ఇంకా అనేక ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాల అవసరం ఉందని తెలిపారు. డివిజన్‌లో మిగిలిన రోడ్ల అభివృద్ధికి అవసరమైన నిధులను దశలవారీగా కేటాయించి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మంత్రి వివరించారు. అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు డైట్ ఛార్జీలు పెంచడంతో పాటు, విద్యార్థినులకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయం పెంచామని చెప్పారు. పేద పిల్లలు చదువులో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను, రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, కులం, మతం, రాజకీయాలకు ఎలాంటి తావు ఉండదని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవంతో జీవించేందుకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు.

ఇప్పటికే చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు, మిగిలిన ప్రాంతాల్లో అవసరమైన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రజల మౌళిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు.

### పదేళ్లలో భారీ వృద్ధి

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది.



### 11 దేశాల్లో సేవలు

భారత్‌లో విజయవంతమైన యూపీఐ ఇప్పుడు అంతర్జాతీయంగానూ విస్తరిస్తోంది. ప్రస్తుతం 11 దేశాల్లో ఈ చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉంది. గ్రీస్, మాల్దీవులు తాజాగా యూపీఐ సేవలను స్వీకరించిన దేశాలుగా నిలిచాయి. భూటాన్, నేపాల్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్, ఖతార్ వంటి దేశాల్లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో విదేశాల్లో ఉన్న భారతీయులు, ఆయా దేశాల్లోని వినియోగదారులు సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడింది.

### జులైలోనే రూ.29.87 లక్షల కోట్ల లావాదేవీలు

యూపీఐ వినియోగం ఎంత భారీ స్థాయికి చేరిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులై నాటికి యూపీఐ నెట్‌వర్క్‌లో 741 క్రియాశీల బ్యాంకులు ఉన్నాయి. ఆ ఒక్క నెలలోనే 2365.8 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ అయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.29.87 లక్షల కోట్లుగా నమోదైంది. చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకు వివిధ అవసరాలకు యూపీఐని ప్రజలు ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్త రియల్‌టైమ్ చెల్లింపుల్లోనూ యూపీఐ తన ప్రత్యేకతను చాటుకుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రియల్‌టైమ్ చెల్లింపు లావాదేవీల్లో యూపీఐ వాటా దాదాపు 49 శాతంగా ఉంది. రిటైల్ డిజిటల్ చెల్లింపుల వృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన నివేదికలోనూ భారత్ సాధించిన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించింది.

### కొత్త ఫీచర్లతో మరింత సులభంగా

వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు యూపీఐలో కొత్త ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నారు. 2025లో ఆన్-డివైస్ అథెంటికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ వంటి సదుపాయాలను ఉపయోగించి యూపీఐ చెల్లింపులను ఆమోదించవచ్చు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు ---- ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఆగస్టు 26 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వివిధ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. మండలంలోని జగ్గారం గ్రామంలో కూరం నాగరాజు కి దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న బ్యాటరీతో చార్జింగ్ చేసుకుని నడిచే నాలుగు చక్రాల వాహనాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు .దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.అనంతరం పట్వారిగూడెం గ్రామంలో శ్రీరాముల శ్రీనివాసాచారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం బాలరాజుగూడెం గ్రామంలో కుర్సం వారి వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి.

**- అదనపు కలెక్టర్ శ్రీ నివాస రెడ్డి**

**ఖమ్మం, ఆగస్టు -26,మీ వార్త ప్రతినిధి.**

బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. జూన్, 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి బ్యాంకర్ల పనితీరును సమీక్షించడానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు, ప్రాధాన్యతా రంగాలు ఎంఎస్ఎంఈ, గృహనిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక ఇంధన రుణాలు, ప్రభుత్వ రాయితీ పథకాలు పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ రుణాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని బ్యాంకుల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ దరఖాస్తులను వెంటనే అర్హులైన రైతులకు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మహిళా సంఘాల రుణాలకు సంబంధించి ఎన్పీఏ తగ్గించే దిశగా బ్యాంకర్లు, డీఆర్డీఏ, మెప్మా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ హెచ్ జీ రుణాలను తక్షణమే పంపిణీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, మెప్మా పీడీ నళిని, డీపీఎం అంజనేయులు, ఆర్బీఐ ఎల్డీఓ వెన్న శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం సుజిత్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భారత్‌లో పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధులు

**98% కేసులకు హెచ్1ఎన్1 వైరస్ రకమే కారణం: ఐసీఎంఆర్**



భారతదేశంలో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న శ్వాసకోశ వ్యాధులకు హెచ్1ఎన్1 వైరస్ రకమే ప్రధాన కారణమని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్? మంగళవారం వెల్లడించారు. తాము పరీక్షించిన ఇన్‌ఫ్లూయెంజా-ఏ కేసుల్లో దాదాపు 98 శాతం ఈ వైరస్ రకానికే చెందినవని ఆయన తెలిపారు. వైరస్‌ల వ్యాప్తిని ఎప్పటికప్పుడు కనిపెట్టేందుకు, భారతదేశం ఒక బహుళ అంచెల, రియల్ టైమ్ వ్యాధి నిఘా నెట్?వర్క్?ను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఈ నిఘా వ్యవస్థ రాష్ట్ర స్థాయి డేటాను 'సమీకృత ఆరోగ్య సమాచార వేదిక' (ఐహెచ్ఐపీ), 'జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం(ఎన్‌సీడీసీ)తో అనుసంధనం చేస్తుందని తెలిపారు. దీనితోపాటు ఐసీఎంఆర్? నేరుగా ఆసుపత్రుల నుంచి సేకరించిన శాంపిల్స్ ద్వారా హెచ్1ఎన్1 వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదలను తక్షణమే గుర్తించి, నివారణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. "దేశంలో ఏ వైరస్ ఎలా వ్యాప్తి చెందుతుందో మనకు ఎలా తెలుస్తుంది? కొవిడ్ తర్వాత, భారతదేశంలో ఏ సమయంలో ఏం జరుగుతుందో రియల్? టైమ్?లో గుర్తించే సామర్థ్యాన్ని మనం పెంచుకున్నాం. మేము బహుళ స్థాయిల్లో నిఘా పెడతాం. మొదట ఐహెచ్?ఐపీ, ఎన్?సీడీసీ నిఘా ద్వారా అన్ని రాష్ట్రాల నుంచి ఇన్ఫెక్షన్ల సమాచారం వస్తుంది. దాన్ని మేము తీసుకుంటాం. వారి ల్యాబ్?ల నుంచి వచ్చిన నివేదికలు కూడా మాకు అందుతాయి. ఇవి కాకుండా, ఈ హెచ్?1ఎన్?1 వైరస్? లాంటి ప్రతి సింగ్రోమ్?లను కనిపెట్టడం కోసం, మేము దేశమంతటా 73 ల్యాబ్?లు/ ఆసుపత్రుల ద్వారా ఐసీఎంఆర్? సెంటినెల్? నిఘాను ఏర్పాటు చేశాం. ఇది ఎన్?సీడీసీ కంటే పై స్థాయిలో జరుగుతుంది" అని భారత వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్? రాజీవ్ బాల్? తెలిపారు.

### విపరీతంగా పెరుగుతున్న కేసులు

ఇతర శ్వాసకోశ వైరస్?లతో పోలిస్తే హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్లు దేశవ్యాప్తంగా విపరీతంగా పెరుగుతున్నాయని రాజీవ్ బాల్ తెలిపారు. అదే సమయంలో కొవిడ్-19 కేసులు స్థిరంగా తగ్గుముఖం పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. "ప్రస్తుతం శ్వాసకోశ నిఘా ప్రకారం, హెచ్1ఎన్1 (ఇన్‌ఫ్లూయెంజా-ఏ) ఎక్కువగా వ్యాప్తిలో ఉంది. మనుషులకు ఇన్‌ఫ్లూయెంజా-ఏ, ఇన్‌ఫ్లూయెంజా- బి అనే రెండు రకాలు వస్తాయి. ఇన్‌ఫ్లూయెంజా-ఏలో మేము ఎక్కువగా చూస్తున్నది హెచ్?1ఎన్?1 వైరస్?. ఇది సుమారు 97-98 శాతంగా ఉంది. కాగా హెచ్?3ఎన్?2 రకం వైరస్ కేవలం 2 నుంచి 3 శాతం మాత్రమే ఉంది. దీనితోపాటు విక్టోరియా లీనియేజ్?కి చెందిన ఇన్?ఫ్లూయెంజా-బి కూడా వ్యాప్తిలో ఉంది. ఇందులో రెండు రకాలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఒక్కటి మాత్రమే వ్యాప్తిలో ఉంది. అది కూడా అంత ఎక్కువగా లేదు. హెచ్1ఎన్1 మాత్రమే ప్రధానంగా ఎక్కువగా వ్యాప్తిస్తోంది. మూడోది సార్స్-కోవ్-2 (కొవిడ్-19) కేసులు అంతకు ముందు కొద్దిగా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇప్పుడు అవి తగ్గుముఖం పడుతున్నాయి" అని భారత వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్ చెప్పారు.

# బిజినెస్

## హోండా సరికొత్త టూవీలర్లు


**స్కూటర్ ధర 1.70 లక్షలు**

**బైక్ ధర రూ. 2.22 లక్షలు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హోండా.. దేశీయ మార్కెట్లోకి సరికొత్త టూవీలర్లను తీసుకొచ్చింది. అడ్వెంచర్‌స్టైల్ కలిగిన ఏడీవీ 160 స్కూటర్‌ను ప్రవేశపెట్టింది. ఈ వాహనం ధర రూ.1.70 లక్షలుగా నిర్ణయించింది. 156.9 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో రూపొందించిన ఈ స్కూటర్ లిక్విడ్-కూల్డ్, సింగిల్- సిలిండర్ ఇంజిన్‌తో 16.09 బీహెచ్‌పీ శక్తినివ్వనున్నది. దానంతటదే స్టార్ట్, స్టాప్ అయ్యే టెక్నాలజీ ఉండటంతో ఇంధనం ఆదా కానున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించారు. అలాగే రెబల్ 300పేరిట 286 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో ఓ బైక్‌ను పరిచయం చేసింది. దీని ప్రారంభ ధర రూ.2.22 లక్షలుగా నిర్ణయించింది. సంస్థ వెబ్‌సైట్‌పై రూ.5వేల టోకెన్ ఎమౌంట్‌తో ఈ వాహనాలను బుక్ చేసుకోవచ్చు. అక్టోబర్‌లో డెలివరీలు మొదలవుతాయి.

## హైదరాబాద్‌లో ఎన్విడియా రూబిన్ జీపీయూలు



**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న గిగావాట్ కంప్యూట్ సామర్థ్యంలో భాగంగా హైదరాబాద్‌లోని తన తొలి ఏఐ ఫ్యాక్టరీలో వెరా రూబిన్ ఎన్‌వీఎల్ 72 ర్యాక్ స్కేల్ సిస్టమ్స్‌గా సుమారు 9,000 ఎన్విడియో రూబిన్ జీపీయూలను ఏర్పాటు చేసేందుకు ఏఎంఐ ముందుకొచ్చింది. గ్రీన్‌కో ప్రమోటర్లు ఏర్పాటు చేసిన ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాట్‌ఫామ్ ఏఎం ఇంటెలిజెన్స్ ఎనర్జీ, కంప్యూట్, ఇన్నోవేషన్ సమ్మిళితంతో ఏఐ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తూ ప్రపంచంలోనే అగ్రగామి ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థగా ఎదిగేందుకు క్రమంగా అడుగులు వేస్తున్నది. ఈ లక్ష్యం దిశగా తొలి అడుగు వేస్తూ హైదరాబాద్‌లోని తన తొలి ఏఐ ఫ్యాక్టరీ కోసం 2027 తొలి త్రైమాసికంలో డెలివరీ అయ్యేలా వెరా రూబిన్ కొనుగోలుకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. 30 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ వెరా రూబిన్ ఎన్‌వీఎల్ 72 ర్యాక్ స్కేల్ సిస్టమ్స్‌గా ఏర్పాటు చేయనున్న 9000 ఎన్విడియో రూబిన్ జీపీయూలు ఈ ఆర్డర్‌లో ఉందని కంపెనీ చైర్మన్ అనిల్ చలమశెట్టి తెలిపారు.

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ కొత్త రూల్స్.. సెల్లర్లకు కొత్త టెన్షన్!

పండుగల సీజన్ షాపింగ్ మొదలవుతున్న తరుణంలో ఈ--కామర్స్ సంస్థలు తమ ప్లాట్‌ఫాంలపై విక్రయించే సెల్లర్స్‌కి షాకిచ్చాయి. ఆర్డర్ల రద్దుకు సంబంధించి సెల్లర్ ఫీజులు, పెనాల్టీలు పెరిగే విధంగా విధానాలను సవరించాయి. అమెజాన్ ఇండియా తమ సెల్లర్ ఫోరంలో ఉంచిన నోటీసు ప్రకారం కంపెనీ తమ ఈజీ షిప్, సెల్ఫ్ షిప్ సర్వీసులను ఉపయోగించుకునే సెల్లర్లకు సంబంధించి ఆర్డర్ క్యాన్సిలేషన్ ఫీజులను లెక్కించే విధానాన్ని మార్చింది. ఇది ఆగస్టు 17 నుంచి అమల్లోకి తెచ్చింది. ఈజీ షిప్ కింద విక్రేతలు తమ ఉత్పత్తులను తామే నిల్వ చేసుకుని, ఆర్డరు వచ్చినప్పుడు ప్యాక్ చేసి, ఈజీ షిప్ పికప్ ఎగ్జిక్యూటివ్‌కి అందిస్తారు. వారు ఆ ప్రోడక్టును సకాలంలో డెలివరీ అయ్యేలా చూస్తారు. ఇక సెల్ఫ్ షిప్ విషయానికొస్తే విక్రేత స్వయంగా తమ కొరియర్ లేదా డెలివరీ సర్వీసును ఉపయోగించి కొనుగోలుదారులకు ప్రోడక్టును చేరవేస్తారు. ఇందులో అమెజాన్ లాజిస్టిక్స్ ప్రమేయమేమీ ఉండదు. ఇప్పటివరకు కేటగిరీ రిఫరల్ చార్జీ ఆధారంగా ఉండే ఫీజులు, ఇకపై ఆర్డరు విలువలో ఇంత శాతం అని లెక్కించనున్నట్లు అమెజాన్ ఇండియా పేర్కొంది. సవరించిన విధానం ప్రకారం రూ. 10,000 లోపు విలువ చేసే ఆర్డర్లపై 10 శాతం చార్జీ ఉంటుంది. రూ. 10,001 నుంచి రూ. 50,000 వరకు ఆర్డర్లపై 8 శాతంగా, అక్కడి నుంచి రూ. 1,00,000కు విలువ చేసే ఆర్డర్లపై 5 శాతం, అంతకు మించిన వాటిపై 2 శాతంగా చార్జీలు ఉంటాయి. 18 శాతం జీఎస్‌టీ అదనంగా ఉంటుంది. కొనుగోలు అభ్యర్థన మేరకు కాకుండా ఇతరత్రా ఏవైనా కారణాల వల్ల విక్రేత క్యాన్సిల్ చేసినా ఈ చార్జీలు వర్తిస్తాయి. ముందుగా పేర్కొన్న షిప్పింగ్ తేదీకి 24 గంటల్లోపల విక్రేత పంపించకపోతే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దయిపోతుంది.

**క్లోజింగ్ ఫీజు పెంపు..**

ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్, ఈజీ షిప్, సెల్లర్ ఫ్లెక్స్ మాధ్యమాలవ్యాప్తంగా సెప్టెంబర్ 7 నుంచి క్లోజింగ్ ఫీజులను పెంచనున్నట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. ఉత్పత్తి ధర శ్రేణిని బట్టి అమెజాన్‌లో ఉత్పత్తిని విక్రయించిన ప్రతిసారి క్లోజింగ్ ఫీజును కంపెనీ విధిస్తుంది. రూ. 500 వరకు ధర ఉండే ఉత్పత్తులపై ఫీజు రూ. 1 చొప్పున, రూ. 500కి



మించిన ధర ఉండే వాటిపై రూ. 3 చొప్పున పెంపు ఉంటుంది. ఇంధన, లాజిస్టిక్స్ వ్యయాలు పెరగడం ఇందుకు కారణమని సంస్థ తెలిపింది. మరోవైపు, ఆర్డర్ ఫుల్‌ఫిల్‌మెంట్‌లో లోపాలకు సంబంధించి మూడంచెల పెనాల్టీ విధానాన్ని ఫ్లిప్‌కార్ట్ ఆగస్టు 23 నుంచి అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం హామీ ఇచ్చిన డిస్పాచ్ డేట్ (డీబీడీ) కల్లా పికప్ చేసుకోవడానికి ఉత్పత్తిని సిద్ధం చేయకపోతే, ప్రతి షిప్‌మెంట్‌పై రూ. 30 జరిమానా ఉంటుంది. ఆర్డరును విక్రేత క్యాన్సిల్ చేసినా, లేదా మూడు సార్లు డిస్పాచ్ గడువు దాటిపోయి క్యాన్సిల్ అయిపోయినా ఒక్కో షిప్‌మెంట్‌కి రూ. 60 పెనాల్టీ ఉంటుంది. ఒకవేళ ఆర్డరులో జాప్యం జరిగి, తదుపరి రద్దయిపోతే పెనాల్టీ రూ. 90కి పెరుగుతుంది. గతంలోనైతే డీబీడీని ఉల్లంఘిస్తే కొంత సమయం పాటు విక్రేత అకౌంటును లాక్ చేసేసేవారు. ఫలితంగా విక్రేత వ్యాపారంపై గణనీయంగా ప్రభావం పడేది. ఫ్లిప్‌కార్ట్‌లో కొత్తగా చేరిన విక్రేతలకు తాజా విధానం వర్తించదు. సెల్లర్లు మరింత మెరుగ్గా ప్లాన్ చేసుకునేందుకు, కస్టమర్ అనుభూతిని మరింత మెరుగుపర్చేందుకే ఈ మార్పులు, చేర్పులను ఉద్దేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. డీబీడీ నిబంధనలు సరిగ్గా పాటించే వారికి వేగంగా చెల్లింపులు జరపడం, కాంప్లిమెంటరీగా అడ్వర్?టజింగ్ క్రెడిట్స్ ఇవ్వడం మొదలైన రూపాల్లో ప్రయోజనాలు కూడా ఉంటాయని వివరించాయి. 'మా ప్లాట్‌ఫాం ద్వారా కస్టమర్లు ఇచ్చే ఆర్డర్లను విక్రేతలు విశ్వసనీయంగా డెలివరీ చేయాలని మేము ఆశిస్తాం. సకాలంలో, విశ్వసనీయతతో ఫుల్‌ఫిల్‌మెంట్ ఉండేలా చూసేందుకే ఈజీ షిప్, సెల్ఫ్--షిప్ సెల్లర్లకు సంబంధించిన క్యాన్సిలేషన్ ఫీజులను సవరించాం. దీనికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఆర్డరును విక్రేత క్యాన్సిల్ చేసినప్పుడు మాత్రమే ఇది వర్తిస్తుంది. అలాంటి సందర్భాలు చాలా అరుదుగా ఉంటాయి. అమెజాన్‌డాట్‌ఇన్‌లో వచ్చే ఆర్డర్లలో వీటి వాటా 1 శాతం కన్నా తక్కువే. విక్రేతల పరిధిలో లేని అంశాల వల్ల ఆర్డరు రద్దయిన పక్షంలో వారు నష్టపోకుండా చూసేందుకు తగు జాగ్రత్త చర్యలు కూడా అమలు చేస్తున్నాం' అని అమెజాన్ ప్రతినిధి తెలిపారు.

**మాపై భారం సరికాదు..**

ఒకోసారి డెలివరీ సిబ్బంది సకాలంలో రాకపోవడం వల్ల కూడా ఆర్డరు రద్దయ్యే అవకాశం ఉంటుందని, ఇలా తమ పరిధిలో లేని అంశాలకు కూడా తమనే బాధ్యులను చేస్తే ఎలా అని కొత్త విధానాలను కొందరు విక్రేతలు అంటున్నారు. అలాంటి సందర్భాల్లో క్యాన్సిలేషన్ ఫీజులను తమపైనే మోపడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా ఒకే ఉత్పత్తికి సంబంధించి అమెజాన్‌కి చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకునే విక్రేతలు, ఈజీ షిప్‌ని ఉపయోగించుకునే సెల్లర్లు కట్టే ఫీజుల మధ్య ఒక్కో యూనిట్‌కి దాదాపు రూ.45 మేర వ్యత్యాసం ఉంటుందని, దీనివల్ల విక్రేతలకు సమాన అవకాశాలు లభించవని వారు పేర్కొన్నారు. అత్యుత్తమ సర్వీస్ ప్రమాణాల ఆవశ్యకతను విక్రేతలు అర్థం చేసుకోగలరని, కాకపోతే సరిగ్గా పండుగ సీజన్ ముందు క్యాన్సిలేషన్ తదితర పెనాల్టీలను ఈ--కామర్స్ సంస్థలు పెంచేయడమనేది ఆందోళనకరమైన విషయమని ఫోరం ఫర్ ఇంటర్నెట్ రీసెల్లర్స్, సెల్లర్స్ అండ్ ట్రేడర్స్ (ఫస్ట్ ఇండియా) ట్రస్టీ వినోద్ కుమార్ తెలిపారు. చాలా తక్కువ మార్జిన్లు, పెరుగుతున్న ఖర్చులతో సతమతమవుతున్న చిన్న, మధ్య తరహా సంస్థలపై దీని ప్రభావం భారీగా ఉంటుదన్నారు. ఆర్డర్లు రద్దు కావడానికి, జాప్యానికి సంబంధించి ప్రతి దానికీ విక్రేతే కారణం కాబోరని.. లాజిస్టిక్స్ వైఫల్యం, ప్లాట్‌ఫాంలో సమస్యలు, డిమాండ్ ఒక్కసారిగా పెరగడం, కస్టమర్ల వైపు నుంచి ఉండే సవాళ్లు కూడా కారణంగా ఉంటాయని వివరించారు.

# ఇండో-అమెరికా వాణిజ్య బలోపేతానికి..

**హైదరాబాద్ :** భారత్‌కు అమెరికా రాయబారి సెర్గియో గోర్, ఆ దేశ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ఇక్కడి చారిత్రక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఉన్నతస్థాయి బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం, పారిశ్రామిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా ఈ మీటింగ్ జరిగినట్టు మంగళవారం విడుదలైన ఓ ప్రకటన పేర్కొన్నది. ఇక అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ విందు సమావేశంలో రక్షణ రంగ తయారీ, సెమీకండక్టర్స్, ఫార్మాస్యూటికల్స్, టెక్నాలజీ తదితర రంగాలకు చెందిన కంపెనీల కీలక ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల్లో ప్రపంచ శ్రేణి వ్యాపార పెట్టుబడులకు వ్యూహాత్మక ద్వైపాక్షిక విధానంపై చర్చ జరిగింది. 'అమెరికా,



భారత్‌లు చాలా కాలం నుంచి వ్యూహాత్మకంగా కలిసి పని చేస్తున్నాయి. నేడు రక్షణ, సాంకేతికత, లైఫ్ సైన్సెస్, అంతరిక్ష రంగాల్లో బలమైన సహకారం నడుస్తున్నది. ఇది దీర్ఘకాలిక వ్యాపార భాగస్వామ్యాల పునాదిపై నిర్మితమైంది. ఈ భాగస్వామ్యాలకు మీలాంటి ఎందరో తమ డీల్స్ ద్వారా దోహదం చేశారు' అని గోర్ అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలకు చెందిన వ్యాపార, పారిశ్రామికవేత్తలు ట్రస్ట్ ఇనిషియేటివ్, పాక్స్ సిలికా, యూఎస్-ఇండియా కాంపాక్ట్, యూఎస్-ఇండియా వ్యూహాత్మక మినరల్ రికవరీ ఇనిషియేటివ్‌లను సద్వినియోగం చేసుకోవాలని గోర్ పిలుపునిచ్చారు.

# మెరిసిన పసిందు, దినుష..
# ఇంకా వెనుకబడే ఉన్న శ్రీలంక

టీమిండియాతో రెండో టెస్టు మూడో రోజు ఆటలో శ్రీలంక పోరాట పటిమ కనబరిచింది. కొలంబోలో 8/2 ఓవర్‌నైట్ స్కోరుతో మంగళవారం ఆట మొదలుపెట్టింది ఆతిథ్య జట్టు. కాసేటికే ఓపెనర్ కమిల్? మిశారా (19) వెనుదిరిగినప్పటికీ.. నాలుగో నంబర్ బ్యాటర్ పసిందు సూరియబండారా పట్టుదలగా నిలబడ్డాడు.

**మెరిసిన పసిందు**

భారత బౌలర్ల సహనానికి పరీక్ష పెడుతూ.. కమిందు మెండిస్‌తో కలిసి ఐదో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. మొత్తంగా 133 బంతులు ఎదుర్కొన్న పసిందు తొమ్మిది ఫోర్ల సాయంతో 80 పరుగులు సాధించాడు. అయితే, సెంచరీ దిశగా పయనిస్తున్న వేళ రవీంద్ర జడేజా అద్భుత బంతితో పసిందును బౌల్డ్ చేశాడు. దీంతో టీమిండియాకు మంచి బ్రేక్ లభించింది. మిగిలిన వారిలో కమిందు మెండిస్ (32) ఫర్వాలేదనిపించగా.. కెప్టెన్ ధనంజయ డి సిల్వ (8) విఫలమయ్యాడు. వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్‌వెల్లా డకౌట్ అయి నిరాశపరచగా.. ఈసారి సొనాల్ దినుష బాధ్యత తీసుకున్నాడు. అతడికి తోడుగా కేశారా నువాంత (74 బంతుల్లో 18) నిలబడ్డాడు.



**దినుష పోరాటం**

మంగళవారం ఆట ముగిసే సమయానికి దినుష 137 బంతుల్లో 85 పరుగులతో అజేయంగా నిలవగా.. అతడికి తోడుగా లాహిరు కుమార (8లి) నిలిచాడు. వర్షం వల్ల భోజన విరామం తర్వాత ఆటకు అంతరాయం కలిగింది. ఆ తర్వాత చాలా సేపు ఆట కొనసాగగా.. మూడో సెషన్‌ను మధ్యాహ్నం 3.45 నుంచి సాయంత్రం 5.45 నిమిషాల వరకు నిర్వహించాలని భావించారు. అయితే, మరోసారి వర్షం వల్ల అంతరాయం కలగడంతో దాదాపు ఇరవై ఎనిమిది నిమిషాలకు ముందుగానే ఆటను నిలిపివేశారు. అప్పటికి శ్రీలంక ఎనిమిది వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా కంటే.. ఇంకా 238 పరుగులు వెనుకబడి ఉంది. ఓవరాల్‌గా భారత బౌలర్లలో ప్రసిద్ కృష్ణ, మానవ్ సుతార్ చెరో మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. కాగా రెండో రోజు ఆటలో భారత్ తొమ్మిది వికెట్ల నష్టానికి 503 పరుగుల వద్ద తమ మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే.

## రసవత్తరంగా నార్త్-వెస్ట్ పోరు
## ఈస్ట్‌జోన్ భారీ విజయం

**బెంగళూరు:** దులీప్ ట్రోఫీలో వెస్ట్, నార్త్ జోన్ మధ్య జరుగుతున్న రెండో క్వార్టర్స్ పోరు ఆసక్తికరంగా సాగుతున్నది. విజయం ఇరుజట్ల మధ్య దోబూచులాడుతున్న వేళ.. గెలుపునకు వెస్ట్‌జోన్‌కు 67 పరుగులు అవసరమవగా నార్త్‌కు 3 వికెట్లు కావాలి. ఈ నేపథ్యంలో ఆట ఆఖరి రోజైన బుధవారం ఎవరిని విజయం వరిస్తుందనేది ఆసక్తికరం. మూడో రోజు ఓవర్‌నైట్ స్కోరు 107/4తో ఆట ఆరంభించిన నార్త్.. 222 రన్స్‌కు ఆలౌటై ప్రత్యర్థి ఎదుట 287 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. ఛేదనలో రుతురాజ్ గైక్వాడ్ సేన ఆట ముగిసే సమయానికి 220/7తో నిలిచింది. ముషీర్ ఖాన్ (96), రుతురాజ్ (66) రాణించారు. ఉర్విల్ పటేల్ (17 బ్యాటింగ్), తనుష్ కోటియాన్, శార్దూల్ ఠాకూర్ ఉండటంతో విజయంపై వెస్ట్ భరోసాగా ఉంది. ఇక నార్త్‌ఈస్ట్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈస్ట్‌జోన్ ఇన్నింగ్స్ 210 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి సెమీస్‌కు చేరింది



# స్పోర్ట్స్

## కార్ల్‌సన్‌ను ఓడించిన 15 ఏళ్ల కుర్రాడు.. 50 ఎత్తుల్లోనే అద్భుత విజయం..!



చదరంగంలో భారత కుర్రాళ్లు అసమాన విజయాలతో దూసుకెళ్తున్నారు. గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద, గుకేశ్, అర్జున్ ఎరిగేసి వంటి వారు ఇప్పటికే తామేంటో నిరూపించుకోగా.. 15 ఏళ్ల వందన్ అలంకార్ సవాయ్ వీరి సరసన చేరాడు. అలాఅనీ అతడేమీ తాజాగా ఏ టోర్నీలోనో విజేతగా నిలవలేదు. కానీ.. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి వార్తల్లో నిలిచాడీ యువ సంచలనం. పదిహేనేళ్ల భారత కుర్రాడి చేతిలో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ కంగుతిన్నాడు. కేవలం 50 ఎత్తుల్లోనే చెస్ దిగ్గజాన్ని చిత్తు చేశాడు వందన్ అలంకార్ సవాయ్ అనే పిల్లాడు. అయితే..ఇంతటి గొప్ప విషయాన్ని అతడు తన తల్లిదండ్రులకు కూడా చెప్పలేదు. చివరకు వాళ్లే తమ కుమారుడు కార్ల్‌సన్‌ను ఓడించిన విషయం తెలిసి ఉప్పొంగిపోయారు. చెస్.కామ్(జప్రవం.ఎశీఎ)వీక్లీ టైటిల్డ్ మంగళవారం ఈవెంట్లో.. ఈఎల్‌వో రేటింగ్ 2,288 ఉన్న వందన.. లెజెండరీ ఆటగాడైన కార్ల్‌సన్‌పై పైచేయి సాధించి ఔరా అనిపించాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన వందన్.. అత్యుత్తమ ఆటగాడైన కార్ల్‌సన్ పొరపాటు చేయడంతో తాను షాకయ్యానని చెప్పాడు. అంతర్జాతీయ స్థాయిలో మాస్టర్‌గా అవతరించడమే నా లక్ష్యం. ఇప్పటికే నా వయసు వారు గ్రాండ్‌మాస్టర్లు అయ్యారు. నేను కూడా ఏదో ఒకరోజు ఆ హోదా అందుకుంటా. అప్పటివరకూ నేను చరిత్ర, రాజనీతి శాస్త్రంపై దృష్టి సారిస్తాను అని వందన్ పేర్కొన్నాడు.